ఎల్‌వోసీ అందజేత

ఆల్విన్‌కాలనీ: కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని ఆస్‌బెస్టాస్ కాలనీకి చెందిన పందిల్వార్ ఆకాష్ కుకు ఎల్‌వోసీ మంజూరైంది. మంగళవారం పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్య మంత్రి సహాయ నిధి పథకం పేద ప్రజలకు గొప్పవరం అని అన్నారు. కార్యక్రమంలో ఎర్ర గుడ్ల శ్రీనివాస్ యాదవ్, కోనేరు రాగప్రసాద్, రాము, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సంతకాల సేకరణ



మోతీనగర్: ఓట్ చోరీతో బీజేపీ పార్టీ దేశంలోని వివిధ రాష్ట్రాల్లో అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తుందని పీసీసీ లీగల్ సెల్ మాజీ ఆర్గనైజ్ సెక్రటరీ, సీనియర్ న్యాయవాది ఎస్‌కే జావిద్ అలీ అన్నారు. ఓట్ చోరీకి నిరసనగా మంగళవారం గాంధీ భవన్‌లో చేపట్టిన సంతకాల సేకరణలో ఆయన పాల్గొని సంతకాలు చేపట్టారు. బీజేపీ పార్టీ నాయబద్ధంగా గెలవాలి తప్ప ఓటు చోరీకి పాల్పడుతూ రాజ్యాధికారం కోసం వెంపర్లాడడం వారికి తగదన్నారు.

డీవీజీ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం



ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ ఫేజ్ 2లో నివసించే విఠల్ అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆదేశాల మేరకు స్థానిక నాయకులను బాధిత కుటుంబ సభ్యులను మంగళవారం పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, ఎం. శ్రీనివాస్, రమేష్‌రావు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

- డివిజన్ నుంచి అత్యధిక మెజార్టీ ఇవ్వాలి
- ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు పాదయాత్ర
- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్యకర్తలు

కూకట్‌పల్లి: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం ఎర్రగడ్డ డివిజన్‌కు చెందిన నాయకులు, కార్యకర్తలతో ప్రధాన కార్యదర్శి షరీఫ్ నివాసం వద్ద సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఎంత విధ్వంసం జరిగిందో, గత కేసీఆర్ పరిపాలనలో ప్రజలు ఎలాంటి సంక్షేమం అభివృద్ధి చూశారనేది గుర్తు చేయాలని సూచించారు. ఇప్పటికే ప్రజలు కేసీఆర్ పరిపాలన మళ్లీ వస్తే బాగుంటుందనే ఉద్దేశంతో ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఈ నెల 5 నుంచి ఇంటింటికీ తిరిగి ఎండ కట్టాలన్నారు. ఇందుకు సంబంధించి కార్పొరేటర్‌లతో పాదయాత్ర నిర్వహిస్తామని తెలిపారు. ఎర్రగడ్డ డివిజన్ నుంచి మాగంటి సునీతకు అత్యధిక మెజార్టీ ఇచ్చేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. సమావేశంలో ఎమ్మెల్సీ సలీం, సీనియర్ నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డి, కూకట్‌పల్లి నియోజకవర్గం కో ఆర్డినేటర్ సతీష్ అరోరా, ఎర్రగడ్డ డివిజన్ ప్రెసిడెంట్ సంజీవ, కూకట్‌పల్లి కార్పొరేటర్‌లు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

డివిజన్ అభివృద్ధికి నిరంతర కృషి



పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్

ఓల్డ్ బోయిన్‌పల్లి: డివిజన్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని కార్పొరేటర్ నర్సింహయాదవ్ అన్నారు. మంగళవారం ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లోని వల్లబ్‌నగర్‌లో రూ. 30 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న డ్రైనేజీ పైపులైన్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజకీయ జీవితాన్ని ఇచ్చిన ప్రజల కోసం నిరంతరం పని చేస్తానని అన్నారు. ఎమ్మెల్యే సహకారంతో మంచినీరు, విద్యుత్, పార్కులు, సీసీ, బీటీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, శ్మశాన వాటికల అభివృద్ధి, చెరువుల సుందరీకరణ వంటి ఎన్నో అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ యాదగిరి, సూపర్‌వైజర్ రాజేష్, నాయకులు ఇర్ఫాన్, మేకల హరినాథ్, బల్వంత్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, వేణుగోపాల్‌రెడ్డి, కిరణ్‌గౌడ్, బలరాం, నర్సింహులు, మహేందర్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, ఇలియాస్, షర్ఫుసోఫీ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ సంబురం



ఆస్‌బెస్టాస్ కాలనీలో..



గాయత్రినగర్‌లో..



వివేకానందనగర్‌లో..

కూకట్‌పల్లి, జోన్ బృందం: నియోజకవర్గంలో బతుకమ్మ సంబురాలు ఘనంగా జరిగాయి. మహిళలు, యువతులు ఉత్సాహంగా పాల్గొన్నారు. స్థానికంగా ఉన్న కొలనులలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

వైభవంగా బ్రహ్మోత్సవాలు

ఆల్విన్‌కాలనీ: బాలానగర్ డివిజన్ పరిధి, సాయినగర్‌లోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో జరిగిన 36వ బ్రహ్మోత్సవాల్లో మంగళవారం ముఖ్య అతిథిగా పీఏసీ చైర్మన్ గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్ యాదవ్, హరిచందు, ఆలయ ప్రెసిడెంట్ సురేందర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ బిచ్చయ్యనాయక్ పాల్గొన్నారు.

ఇంటి వద్దకే ఎఫ్ఐఆర్ కాపీ



ఎఫ్ఐఆర్ కాపీని అందజేస్తున్న సీఐ నర్సింహరాజు

బాలానగర్: ప్రజలకు పోలీస్ సేవలను మరింత చేరువ చేయాలని ఉద్దేశంతో బాలానగర్ పోలీసులు ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో మరో ముందడుగు వేశారు. సైబరాబాద్ సీపీ ఆదేశాల మేరకు వృద్ధులు, దివ్యాంగులు కోసం సరికొత్త సౌలభ్యాన్ని ప్రారంభించారు. 65 సంవత్సరాల వృద్ధురాలు సరికొండ భ్రమరాంబ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన బాలానగర్ పోలీసులు.. మంగళవారం ఉదయం ఇమె ఇంటికి వెళ్లారు. స్వయంగా బాలానగర్ సీఐ నర్సింహ రాజు వృద్ధురాలికి ఎఫ్ఐఆర్ కాపీని అందజేశారు. అందులోని వివరాలను ఆమెకు చదివి వినిపించారు. కార్యక్రమంలో ఎస్ఐ వినోద్ కుమార్, మహిళా కానిస్టేబుల్స్ నవనీత, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

వెండి తొడుగులు విరాళం



కూకట్‌పల్లి: కూకట్‌పల్లిలోని సీతారామచంద్రస్వామి దేవస్థానంలో మంగళవారం గోదా దేవి అమ్మవారి ఆలయం ద్వారాలకు వెండి తొడుగులు చేయించటానికి విరాళం అందజేశారు. సుమారు 35 కిలోలను రాధాకృష్ణ, ఝాన్సీ లక్ష్మి దంపతులు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో దేవస్థానం కార్యనిర్వాహణాధికారికి అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి, మాజీ చైర్మన్ శ్రీనివాసరావు, భాస్కరరావు పాల్గొన్నారు.

అలంకరణ.. విశేష పూజలు

పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు

కూకట్‌పల్లి(జోన్‌బృందం): కూకట్‌పల్లి జంట సర్కిళ్ల పరిధిలో దసరా నవరాత్రి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. కార్పొరేటర్‌లు, పార్టీల నాయకులు, భక్తులు ఆలయాలకు విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పలువురు మహిళలు సామూహిక కుంకుమార్చనల్లో పాల్గొన్నారు.



కనకదుర్గ ఆలయంలో నవదుర్గ హోమంలో పాల్గొన్న భక్తులు



ఆంజనేయనగర్‌లోని అమ్మవారి పూజలో..



ఫతేనగర్ పైపులైన్ రోడ్డు జవహర్‌నగర్‌లో..



వైష్ణవిమాతా ఆలయంలో అన్నదాన కార్యక్రమంలో కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్



కేపీహెచ్‌బీకాలనీ రోడ్డునెంబర్ 2 హనుమాన్ దేవాలయంలో..



కేపీహెచ్‌బీ కాలనీ కనకదుర్గా దేవి ఆలయంలో..



కూకట్‌పల్లి, సుమిత్రానగర్‌లోని కనకదుర్గాదేవి ఆలయంలో..